సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా
ఆదివారం । 7 । జనవరి । 2024



కిలో టమాట రూ.16

అనంతపురం శివారు కక్కలపల్లి మండీలో శనివారం కిలో టమాట గరిష్టంగా రూ.16, కనిష్టంగా రూ.6, సరాసరిన రూ.10 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.



పథకాలే మా విజయసోపానాలు

సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తన విజయసోపానాలుగా నిలుస్తాయని మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. శనివారం ఆమె పెనుకొండకు వచ్చారు. 8లో

గరిష్టం/కనిష్టం
32.9°/ 17.7°

జిల్లా పరిధిలో శనివారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉదయం పూట చలి తీవ్రత బాగా పెరిగింది. గంటకు 4 నుంచి 6 కిలో మీటర్ల వేగంతో తూర్పు దిశగా గాలి వీచింది.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

శ్రీ సత్యసాయి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 92913 29249 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
మడకశిర	రూ. 680/-	పుట్టపర్తి	రూ. 525/-
హిందూపురం	రూ. 525/-	కదిరి	రూ. 725/-
పెనుకొండ	రూ. 520/-	ధర్మవరం	రూ. 725/-

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన PIL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

07-01-2024
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

న్యూస్‌రీల్

నేడు పుట్టపర్తికి జస్టిస్ ఎన్వీ రమణ

పుట్టపర్తి అర్బన్: సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ ఆదివారం పుట్టపర్తికి విచ్చేయనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం పుట్టపర్తికి వస్తున్న ఆయన... సాయంత్రం 4 గంటలకు సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకోనున్నారు. రాత్రి పుట్టపర్తిలోనే బస చేయనున్నారు. సోమవారం ఉదయం దర్శనం అనంతరం సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. 11 గంటలకు పుట్టపర్తి నుంచి తిరిగి బెంగళూరు వెళ్లనున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి: కలెక్టర్



గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డి

లేపాక్షి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే గుర్తించిన స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఎస్పీ మాధవరెడ్డి, సబ్‌కలెక్టర్ అపూర్వ భరత్‌తో కలిసి మండలంలోని నాయనిపల్లి క్రాస్ వద్ద ఉన్న బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటుకు పాఠశాల గదులను పరిశీలించారు. చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.

జోరుగా పింఛన్ల పంపిణీ



అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డయాలసిస్ పేషెంట్ బాబా ఫక్రుద్దీన్‌కు రూ.10 వేల పింఛన్ అందజేస్తున్న వలంటీర్ గౌతమి

పుట్టపర్తి అర్బన్: 'వైఎస్సార్ పింఛన్ కానుక' పంపిణీ జిల్లాలో జోరుగా సాగుతోంది. జిల్లాలో 2,75,844 మంది పింఛన్ లబ్ధిదారులుండగా, ప్రభుత్వం రూ. 82,37,05,000 మంజూరు చేసింది. వలంటీర్లు శనివారం నాటికి 59 శాతం పంపిణీ పూర్తి చేశారు. జబ్బులతో ఇతర ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి వద్దకే వెళ్లి వలంటీర్లు పింఛన్ మొత్తం అందజేస్తుండగా, లబ్ధిదారులు కృతజ్ఞతలు చెబుతున్నారు.

మడకశిర ఎంఈఓ అరెస్ట్



ఎంఈఓ శ్రీనివాసులు

తంబళ్లపల్లె: ఉద్యోగాలిప్పిస్తానని నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేసిన కేసులో మడకశిర ఎంఈఓ మేనాటి శ్రీనివాసులు భాస్కర్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ఎంఈఓ, మరో ఇద్దరు కలిసి సచివాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పలువురు నిరుద్యోగుల నుంచి డబ్బు వసూలు చేసి బోగస్ అపాయింట్‌మెంట్ లెటర్లు కూడా ఇచ్చారు. వాటిని తీసుకున్నవారు సంబంధిత సచివాలయాలకు వెళ్లారు. ఈ క్రమంలోనే కొందరు 2021లో తంబళ్లపల్లె ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చారు. అయితే వాటిని బోగస్ లెటర్లుగా నిర్ధారించిన అధికారి మడకశిర ఎంఈఓ ఎం.ఎస్.భాస్కర్ సహా మరో ఇద్దరిపై ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో భాగంగా శనివారం ఎంఈఓను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా, జడ్జి రిమాండ్‌కు ఆదేశించారు.

స్నాతకోత్సవ సంబరం

- ఘనంగా జేఎన్‌టీయూఏ 13వ స్నాతకోత్సవం
- 71 మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు బంగారు పతకాలు



స్నాతకోత్సవ వేదికపై గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్య అతిథి వేగేశ్న సత్యనారాయణ రాజు, గౌరవ డాక్టరేట గ్రహీత కె.బాల నాగిరెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, జేఎన్టీయూ(ఏ) వీసీ రంగజనార్దన, రెక్టార్ ఎం. విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, పాలకమండలి సభ్యులు

అనంతపురం: రాయలసీమకే తలమానికంగా నిలిచిన అనంతపురం జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూఏ) 13వ స్నాతకోత్సవ సంబరం అంబరమంటింది. శనివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో కట్టుదిట్టమైన భద్రతా పర్యవేక్షణలో ఈ వేడుక జరిగింది. యూనివర్సిటీ చాన్సలర్/ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఇంజినీరింగ్ విద్యార్థులు పతకాలు, పట్టాలు అందుకోవడం మధురానుభూతిగా నిలిచిపోయింది. ముఖ్య అతిథిగా ట్రాయ్ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ వేగేశ్న సత్యనారాయణరాజు హాజరయ్యారు. విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ కె.బాలవీరారెడ్డికి గౌరవ డాక్టరేట్ ఇవ్వడం ద్వారా జేఎన్‌టీయూ కీర్తికిరీటంలో మరో కలికితురాయి చేరింది. అలాగే 71 మంది బంగారు పతకాలు అందుకున్నారు. వీరిలో 43 మంది అమ్మాయిలే ఉండటం గమనార్హం.

జేఎన్‌టీయూకు సాంకేతిక 'మెరు'పు

అనంతపురం జేఎన్‌టీయూకు మల్టీడిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ (మెరు)గా గుర్తింపు దక్కిందని వీసీ జింకా రంగజనార్దన తెలిపారు. 13వ స్నాతకోత్సవం సందర్భంగా ఆయన జేఎన్‌టీయూ ప్రగతి నివేదికను వివరించారు. 'మెరు' గుర్తింపుతో విభిన్నమైన కోర్సులు, వినూత్నమైన పరిశోధనలు, మౌలిక సదుపాయాలు కల్పించడానికి వీలు కలుగుతుందన్నారు. అనంతపురం క్యాంపస్‌తో పాటు పులివెందుల, కలికిరి ఇంజినీరింగ్ కళాశాలల్లో రూ.254 కోట్లతో కొత్త పాలనా భవనం, ఫార్మసీ బ్లాక్, జిమ్ హాల్, యోగా, మెడిటేషన్ భవనాల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. మైక్రోసాఫ్ట్ స్కిల్ కోర్సుల్లో గతేడాదిలోనే ఏకంగా 1.62 లక్షల మంది విద్యార్థులు శిక్షణ తీసుకున్నారని పేర్కొన్నారు. 2022, 2023 ఏపీ ఈఏపీసెట్‌ను కట్టుదిట్టంగా నిర్వహించామన్నారు.

ప్రపంచ స్థాయి ర్యాంకింగ్‌లో చోటు

ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ 1201–1500లో ఆంధ్రప్రదేశ్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక యూనివర్సిటీగా జేఎన్‌టీయూఏ గుర్తింపు దక్కిందని వీసీ తెలిపారు. ప్రపంచ స్థాయి యంగ్ యూనివర్సిటీ ర్యాంకింగ్ 401–500లోనూ చోటు దక్కిందన్నారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లకు 16 పేటెంట్లు లభించాయన్నారు. వర్సిటీ పరిధిలో 113 ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఉండగా, అందులోని 11,300 మంది వలంటీర్లు 51,230 మొక్కలు నాటారన్నారు. 114 రక్త గ్రూపు నిర్ధారణ క్యాంప్‌లు నిర్వహించి 8,320 మంది రక్తదానం చేశారన్నారు. 2021–22, 2022–23 విద్యా సంవత్సరాల్లో 137 కంపెనీల్లో 1,625 మంది విద్యార్థులకు కొలువులు దక్కాయన్నారు. జేఎన్‌టీయూ(ఏ) ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థి మహమ్మద్ ముజమ్మిల్‌కు రూ.44 లక్షల వార్షిక వేతనం గల ఉద్యోగం దక్కడం గర్వకారణమన్నారు. జయంత్ కుమార్‌రెడ్డికి గేట్‌లో జాతీయ స్థాయి 12వ ర్యాంకు, గీతాచరణ్‌కు జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు వచ్చిందన్నారు. స్నాతకోత్సవ వేదిక మీద ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, సాంకేతిక విద్య డైరెక్టర్ సి.నాగరాణి, రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ఈ.కేశవరెడ్డి, ఓటీపీఆర్ఐ డైరెక్టర్/పాలక మండలి సభ్యులు బి.దుర్గాప్రసాద్, పాలకమండలి సభ్యులు డి.జ్యోతిశ్వరి, జి.మేరీ మాత (ఎస్ఆర్ఐటీ అసోసియేట్ ప్రొఫెసర్), ఎం.రామశేఖర్‌రెడ్డి, జీపీఎం మోహన్ కుమార్ (పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాల), అంజలి జేమ్స్ (డైరెక్టర్, హ్యూమన్ రీసోర్స్, ఫానటిక్స్ ఈ-కామర్స్, హైదరాబాద్), ఎం.వంశీకృష్ణ (కార్డియాలజిస్ట్), బి.ఈశ్వర్‌రెడ్డి, సురేష్ బాబు, సుజాత, ప్రొఫెసర్ కిరణ్మయి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో యూపీఎస్సీ మాజీ సభ్యులు వై.వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఎస్కేయూ రిజిస్ట్రార్ ఎం.లక్ష్మయ్య, మాజీ వీసీ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకుంటున్న వాల్మీకి లక్ష్మీ సాయి అపర్ణ



బంగారు పతకాలు అందుకున్న ఆనందంలో...



స్నాతకోత్సవానికి హాజరైన విద్యార్థులు



బంగారు పతకం దక్కించుకున్న కూతురును ముద్దాడుతున్న తల్లి

శాంతి.. స్వర్ణ కాంతి

జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బీటెక్ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థిని దాసరి శాంతి ఏకంగా ఎనిమిది బంగారు పతకాలు దక్కించుకున్నారు. బీటెక్ సివిల్ ఇంజినీరింగ్ టాపర్స్ ఆఫ్ జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల, 1982 ఎండోమెంట్ బంగారుపతకం , చల్లా సుబ్బరాయుడు స్మారక బంగారు పతకాలు (రెండు), కే.వెంకటేశ్వర రావు స్మారక బంగారు పతకం, ప్రొఫెసర్ టీఎస్ రాఘవన్ స్మారక బంగారు పతకం, చుండుపల్లి వెంకటరాయలు, సరోజమ్మ స్మారక బంగారు పతకం, ప్రొఫెసర్ బి.విజయ భాస్కర్ దేశాయ్ దంపతుల బంగారుపతకం ...ఇలా మొత్తం 8 పతకాలు సాధించారు. దాసరి శాంతి పుట్టపర్తికి చెందిన వారు. జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో 2022–23 విద్యా సంవత్సరంలో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. 90.14 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. అమ్మ సావిత్రి. నాన్న నరసప్ప. నాన్న ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నారు. మొత్తం ముగ్గురు కుమార్తెల్లో శాంతి చిన్నవారు. ఒక అక్క టీసీఎస్‌లో, మరొకరు కాగ్నిజెంట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ సాధించడమే లక్ష్యంగా సన్నద్ధమవుతున్నట్లు శాంతి తెలిపారు. ఏకంగా 8 బంగారు పతకాలు దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రణాళికాబద్ధంగా చదవడం, ప్రొఫెసర్ల సహకారం వల్లే ఈ ఘనత సాధ్యమైందన్నారు.



వీసీ రంగ జనార్దన చేతుల మీదుగా 8 బంగారు పతకాలు అందుకున్న దాసరి శాంతి



డాక్టరేట్ అందుకోవడానికి చంటిబిడ్డతో వస్తున్న ఓ పరిశోధక విద్యార్థి



పీహెచ్‌డీ పట్టా పొందిన అనంతరం విజయదరహాసం

శిక్షణ ఇస్తూ... అభ్యసిస్తూ..



జేఎన్‌టీయూ అనంతపురం క్యాంపస్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో 2021–22 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదు బంగారు పతకాలు రావడం గర్వంగా ఉంది. ఫెయిలైన వారికి సాయం చేయాలనే ఉద్దేశంతో వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చాను. వారికి సబ్జెక్టు పట్ల ఆసక్తి కలిగేలా బోధించాను. నాకు అదే ఉపయోగపడింది. మంచి మార్కులు సాధించి ఐదు బంగారు పతకాలు రావడానికి అదే కారణం. మాది పరిగి మండలంలోని కాలువపల్లి. అమ్మ అలివేలమ్మ, నాన్న ఆనందప్ప ఇద్దరూ వ్యవసాయదారులే. ఐఏఎస్ సాధించాలనే లక్ష్యంతో సన్నద్ధమవుతున్నాను. సత్యసాయిబాబా, అమ్మా, నాన్న కృపతో ఉన్నత స్థాయికి చేరుకుంటాననే నమ్మకం ఉంది.

– సీబీ సాయి కుమార్, ఐదు బంగారు పతకాలు సాధించిన విద్యార్థి

బంగారు పతకం.. ఆనందం



ప్రస్తుతం డెన్మార్క్‌లో ఇన్సులిన్ తయారీ ఫార్ములా విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నాను. ఏడాదికి రూ. 80 లక్షల ప్యాకేజీతో కూడిన కొలువు. జేఎన్‌టీయూ అనంతపురంలో కెమికల్ విభాగంలో బీటెక్ పూర్తి చేశాను. బీటెక్‌లో ఎక్కువగా ఆన్‌లైన్ కోర్సులైన ఎంపీటీఎల్ వంటి వాటిపై ఫోకస్ పెట్టాను. నాన్న సుదర్శన్‌రెడ్డి అల్ట్రాటెక్ కంపెనీలో ఇంజినీర్‌గా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. అమ్మ గౌరీ ప్రోత్సాహంతో మంచి ఫార్మా కంపెనీ పెట్టాలనే ఆశయంతో ఉన్నాను. బంగారు పతకం తీసుకోవడానికి విమాన టికెట్లకు రూ.4.5 లక్షలు ఖర్చు పెట్టి జేఎన్‌టీయూకు వచ్చాను. జీవితాన్ని ఇచ్చిన కళాశాల అంటే ఎంతో ప్రేమ. బంగారు పతకం తీసుకోవడం చాలా ఆనందంగా ఉంది.

– ఎం.సాయి ఉపేంద్రరెడ్డి, కెమికల్ ఇంజినీరింగ్, జేఎన్‌టీయూఏ

తల్లిదండ్రుల కష్టం వృథా కానీయలేదు



మాది నంద్యాల జిల్లా. నాన్న ఇమాం సాహెబ్, అమ్మ మహబూబ్‌బీ. అమ్మా, నాన్న వ్యవసాయ కూలి పనులకు వెళ్లి నన్ను చదివించారు. వారి కష్టం వృథా కానీయకూడదని మంచి ర్యాంకు సాధించి జేఎన్‌టీయూలో మెకానికల్ విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేశా. విమానం ఇంజిన్లలో వాడే మెటీరియల్‌ను అభివృద్ధి చేసే పరిశోధన కొనసాగుతోంది. ప్రస్తుతం విజ్ఞాన వర్సిటీ విశాఖపట్నంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాను. సమాజానికి ఉపయోగపడే పరిశోధన చేస్తున్నందుకు గర్వంగా ఉంది.

– డాక్టర్ ఇస్మాయిల్, మెకానికల్ విభాగం డాక్టరేట్

2019 లో 1,2,3,4,5 ర్యాంకులతో పాటు 600 పైగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సంస్థ
GROUP-I,II
తేజ రఘువీర టవర్స్, అనంతపురము 9948567527, 9490859421 హాస్టల్ కలదు

గ్రూప్-II జూనియర్ స్టడీస్ JL, DL, Dy.EO
45 రోజుల గ్రూప్-II క్రాష్ కోర్సు ప్రారంభం
ఇండియన్ పాలిటీ ప్రత్యేక క్లాసులు 8వ తేది నుండి 14 వరకు
అనంత భవిత IAS అకాడమి
L.S. టవర్స్, లలిత కళాపరిషత్ ఎదురుగా అనంతపురము. 7997592299

గవర్నర్‌కు ఘన స్వాగతం





గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు, పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

చిలమత్తూరు/పుట్టపర్తి టౌన్: మండలంలోని కొడికొండ చెక్‌పోస్ట్ సమీపంలో ఉన్న రక్షా అకాడమీ వద్ద శనివారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం లభించింది. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి ఆయనకు స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, తహసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ आंध्र प्रगति ग्रामीण बैंक
Andhra Pragathi Grameena Bank
(Sponsored by Canara Bank)
COMMITTED TO RURAL DEVELOPMENT

స్పెషల్ ఎడిషన్ ఫిక్స్‌డ్ డిపాజిట్
ప్రగతి కుబేర్ 444 రోజులు

మా ప్రియమైన ఖాతాదారులకు మరియు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

సాధారణ ప్రజానీకం	7.50%
వార్షిక రాబడి	7.71%
వృద్ధులు	8.00%
వార్షిక రాబడి	8.24%
వయోవృద్ధులు (>80 సం.లు)	8.25%
వార్షిక రాబడి	8.51%

వయోవృద్ధులు (>80 సం.లు)

1 సంవత్సరం	7.85%
వార్షిక రాబడి	8.08%
1 సం. పైనుండి 3 సం.లు లోపు	7.90%
వార్షిక రాబడి	8.14%

మహిళలకు 0.05% వడ్డీ అధికం
★ Terms & Conditions Apply
MB ద్వారా e-FD తెరచుటకు QR కోడ్‌ను స్కాన్ చేయండి.
92669 21358
Toll Free 08554 - 360111
www.apgb.in

కనీస డిపాజిట్ సొమ్ము	₹ 10,000/-
గరిష్ట డిపాజిట్ సొమ్ము	Below ₹ 1 Crore

అన్ని డిపాజిట్ ఖాతాలు మా 551 శాఖలలో, 882 బిసి పాయింట్లలో మరియు ఆన్‌లైన్ విధానంలో మొబైల్ బ్యాంకింగ్ ద్వారా తెరవబడతాయి.

క్లుప్తంగా

చిన్నారి గొంతులో ఇరుక్కున్న రూపాయి బిళ్ల


చిన్నారి శ్రీవల్లి


శ్రీవల్లి గొంతులో రూపాయి బిళ్ల (స్కానింగ్ చిత్రం)

రొద్దం: ఓ చిన్నారి గొంతులో రూపాయి బిళ్ల ఇరుక్కుపోయింది. వివరాలు.. మండల కేంద్రానికి చెందిన ఓబులేసు కుమార్తె శ్రీవల్లి స్థానికంగా ఉండే ఓ పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతోంది. శనివారం పాఠశాలకు వెళ్లిన ఆమె.. ఆడుకుంటూ రుపాయి బిళ్ల మింగింది. సమాచారమందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే పెనుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. స్కానింగ్ చేసిన డాక్టర్లు బిళ్ల గొంతులో ఇరుక్కున్నట్లు గుర్తించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి రెఫర్ చేయడంతో తల్లిదండ్రులు అక్కడికి తరలించారు.

చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలు వేయాలి


రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి కృష్ణయ్య

బత్తలపల్లి: గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలు వేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కృష్ణయ్య సూచించారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక, టీకాల గదిని పరిశీలించారు. టీకాల శీతలీకరణ నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారి రామకృష్ణ, ఫార్మసిస్ట్ సరస్వతి, స్టాఫ్ నర్సు సుకన్య, ల్యాబ్ టెక్నీషియన్ రాఘవేంద్ర, సీహెచ్‌ఓ రాజశేఖర్, సూపర్‌వైజర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పథకాలే మా విజయ సోపానాలు

- వైఎస్సార్ సీపీ హయాంలోనే పెనుకొండ అభివృద్ధి
- మంత్రి ఉషశ్రీచరణ్
- ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు


ర్యాలీలో భారీ సంఖ్యలో పాల్గొన్న నాయకులు


ఉషశ్రీచరణ్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

పెనుకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే తమ విజయానికి సోపానంగా నిలుస్తాయని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. నియోజకవర్గ పార్టీ సమన్వయకర్తగా నియమితులైన తర్వాత మొదటి సారిగా శనివారం పట్టణానికి విచ్చేసిన ఆమెకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మార్కెట్ యార్డ్ నుంచి దర్గా సర్కిల్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. దర్గా సర్కిల్‌లో యాపిల్ పండ్లతో చేసిన గజమాలతో ఆహ్వానించారు. బాబయ్య దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మంత్రి ఉషశ్రీచరణ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.

పెనుకొండను మరింత అభివృద్ధి చేసుకుందాం

పెనుకొండ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మంత్రి ఉషశ్రీచరణ్ విలేకరులతో మాట్లాడారు. బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జనరంజకపాలన సాగించారన్నారు. కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా కేవలం అర్హతే ప్రాతిపదికగా ప్రతి పేద కుటుంబానికీ లబ్ధి చేకూర్చారన్నారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ తనకు సొంత అన్నలాంటి వారని మంత్రి పేర్కొన్నారు. త్వరలో ఎమ్మెల్యే స్వగృహంలో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పెనుకొండలో ఇప్పటి వరకూ పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. మెడికల్ కళాశాల, కొండ రోడ్లు, కొండపై లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ నిర్మాణానికి స్థల సేకరణ, ఇస్కాన్‌కు స్థల కేటాయింపు, రోడ్ల విస్తరణ, తాగునీటి సమస్య పరిష్కారం, హౌసింగ్ నిర్మాణం తదితర పనులు ఎంతో చక్కగా ఉన్నాయన్నారు. పెనుకొండ ప్రజలు, నాయకులు, కార్యకర్తలతో మమేకమై నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. వై నాట్ 175 అనే జగనన్న నినాదంతో సాగుతూ పెనుకొండలో మరోసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. పెనుకొండ ప్రజలు చూపిన అనురాగం జీవితంలో మరువలేనని, వారి నమ్మకం మేర అభివృద్ధి ఏమిటో చేసి చూపుతానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్ ఏ ఆదేశం ఇచ్చినా శిరసావహించి పాటిస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో విభేదాలకు తావివ్వకుండా కేవలం జగనన్న వర్గం అన్న నినాదంతో ముందుకు వెళతామన్నారు. చంద్రబాబు మోసపు మాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, పార్టీ పరిశీలకులు బాబురెడ్డి, ఎంపీపీ గీత, వైఎస్సార్ సీపీ మాజీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, మంత్రి భర్త చరణ్‌రెడ్డి, రొద్దం జెడ్పీటీసీ పద్మ, భర్త అక్కులప్ప, ముఖ్య నాయకులు రామ్మోహన్ రెడ్డి, జయశంకరరెడ్డి, సుధాకరరెడ్డి, జయశంకర రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, వైస్ చైర్మన్ సునీల్, బోయమురళి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గంపల రమణారెడ్డి, దిలీప్‌రెడ్డి, సంజీవరెడ్డి, బాలాజీ, టౌన్ కన్వీనర్ బోయనరసింహ, నరసింహమూర్తి, సర్పంచ్ అంజేనాయక్, కిష్ట, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ నూతన పాలక భవనం ప్రారంభం


పాలక భవనాన్ని వర్చువల్‌గా ప్రారంభిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

అనంతపురం: జేఎన్‌టీయూ (ఏ) స్నాతకోత్సవానికి విచ్చేసిన గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ శనివారం వర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన పాలక భవనాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.36.65 కోట్లతో 11 వేల చదరపు మీటర్లలో అత్యాధునికంగా భవనాన్ని నిర్మించారు. ఇకపై ఈ భవనం నుంచే పాలన వ్యవహారాలు కొనసాగనున్నాయి. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు. వర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని కొనియాడారు.

ఆధారాలు లేని రూ.10 లక్షల సీజ్


సీజ్ చేసిన నగదు చూపుతున్న పోలీసులు

చిలమత్తూరు/ పుట్టపర్తి టౌన్: చిలమత్తూరు మండలం కొడికొండ చెక్ పోస్టు వద్ద శనివారం రూ. 10 లక్షల నగదును పోలీసులు సీజ్ చేశారు. ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు కర్ణాటక సరిహద్దు ప్రాంతం కొడికొండ చెక్‌పోస్టు వద్ద సెబ్ విభాగం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రం, చిక్ బళ్లాపూర్‌కు చెందిన మహమ్మద్ అలీ(40) స్కూటీని ఆపి పరిశీలించారు. డిక్కీలో రూ.10 లక్షలు గుర్తించారు. నగదుకు ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో జీఎస్టీ అధికారుల సమక్షంలో సీజ్ చేశారు. ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్‌ఐ గంగాధర్ తెలిపారు.

బాల్య వివాహాలు అరికడదాం

- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు రాజేంద్రప్రసాద్


మాట్లాడుతున్న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్

మడకశిర: బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ కోరారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిపారు. అవగాహన లోపంతోనే బాల్యవివాహాలు చేస్తున్నారన్నారు. బాలికలు, తల్లిదండ్రులకు వీటి అనర్థాలపై విస్తృతంగా చైతన్యం కల్పించాలన్నారు. బాల్య వివాహాలు నేరమని తెలియజేయాలన్నారు. మహిళా పోలీసులు 31,39 జీఓలపై ప్రచారం చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలన్నారు. బాలల హక్కులను పరిరక్షిద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, పిల్లలు చదువుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు. సమావేశంలో జిల్లా బాలల హక్కుల పరిరక్షణ అధికారి మహేష్, ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున, సీడీపీఓ నాగమల్లేశ్వరి, తహసీల్దార్ హసీనా సుల్తానా, ఎంఈఓ నరసింహమూర్తి, ఎస్‌ఐ లోకేశ్, ఏఓ ఆరాధ్య, ఆర్డీటీ అధికారి ఆనంద్, సామాజిక కార్యకర్త ఆనంద్, వీఆర్‌ఓలు, గ్రామ కార్యదర్శులు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్'

- ఓవరాల్ చాంపియన్‌షిప్ కృష్ణా రీజియన్


విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు డాక్టర్ హరినారాయణ, రంగారెడ్డి, ప్రిన్సిపాల్ జయచంద్రారెడ్డి తదితరులు

అనంతపురం: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా మైదానంలో మూడు రోజులుగా సాగుతున్న రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ కళాశాలల 26వ స్పోర్ట్స్ మీట్ ముగిసింది. ఓవరాల్ చాంపియన్‌షిప్‌గా కృష్ణా రీజియన్ నిలిచింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆర్డీటీ డైరెక్టర్ డాక్టర్ హరినారాయణ, చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా కార్యదర్శి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాలిటెక్నిక్ కళాశాలల ఆర్జేడీ నిర్మల్‌కుమార్ ప్రియ, ఆంధ్ర రీజియన్ ఆర్జేడీ జేవీ సత్యనారాయణ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

హిందూపురం అర్బన్: హిందూపురం రైల్వే స్టేషన్ పరిధిలోని మలుగూరు సమీపంలో పట్టాలపై శనివారం గుర్తు తెలియని వ్యక్తి (40) మృతి చెందినట్టు రైల్వే ఎస్‌ఐ బాలాజీ నాయక్ తెలిపారు. రైలు నుంచి కింద పడి మరణించాడా, ఆత్మహత్య చేసుకున్నాడా అనే విషయం తెలియాల్సి ఉందన్నారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి


విద్యార్థులకు చెక్కు పంపిణీ చేస్తున్న విశాలఫెర్రర్

పుట్టపర్తి టౌన్: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వదాన్య సొసైటీ ఆధ్వర్యంలో శనివారం కొత్తచెరువు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులకు పతిభా పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాలఫెర్రర్, కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత బండి నారాయణ స్వామి, హెచ్‌సీఎల్ టెక్నాలజీ ప్రెసిడెంట్ విజయానంద్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ విజయకుమార్ రెడ్డి, పర్యావరణవేత్త లెనిన్, వదాన్య సొసైటీ చైర్మన్ అశోక్ పడిపాటి హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన 35 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విశాల ఫెర్రర్ మాట్లాడుతూ ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. వదాన్య సొసైటీ ప్రతినిధి అశోక్ పడిపాటి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రతిభా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

లేపాక్షి పీహెచ్‌సీ తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్సు


విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

లేపాక్షి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ టాస్క్ ఫోర్సు బృందం శనివారం తనిఖీ చేసింది. వసతులపై బృంద సభ్యులు ఆరా తీశారు. వైద్య సిబ్బందితో మాట్లాడారు. జాతీయ పథకాల గురించి వివరించారు. అనంతరం కంచిసముద్రం రోడ్డులోని వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వారు సందర్శించారు. పిల్లల ఆరోగ్యంపై ఆరా తీశారు. బాలికలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ ఆఫీసర్ కేసీకే నాయక్, డీపీఓ నాగరాజు, ఎస్‌ఓ కళాధర్, వైద్యాధికారులు వెంకట చిరంజీవి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

జగన్‌తోనే మహిళలకు అత్యున్నత స్థానం

- ఆయనకే అక్కచెల్లెమ్మల ఆశీర్వాదం
- హిందూపురం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శాంత


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త జె.శాంత, చిత్రంలో ఎమ్మెల్సీ గంగమ్మ, టీఎన్ దీపిక, తదితరులు

హిందూపురం: సీఎం వైఎస్ జగన్ మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తూ, అత్యున్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహిస్తున్నారని హిందూపురం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త జె.శాంత అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్‌సీపీ విజయ దుందుభి మోగించడం ఖాయమన్నారు. సీఎం వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అక్కచెల్లెమ్మలకు ఇస్తున్న అవకాశాలే తమకు బలమన్నారు. గతంలో రాష్ట్రంలో ఏ పార్టీ కూడా మహిళలకు సరైన అవకాశాలు కల్పించిన దాఖలాలు లేవన్నారు. సీఎం జగనన్న విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాల పరంగా మహిళలకు మొదటిస్థానం కల్పించారన్నారు. అందుకే రాష్ట్రంలో ఎక్కడ చూసినా మహిళలు తమ ఓటు జగనన్నకే అని సగౌరవంగా చెబుతున్నారన్నారు. అక్కచెల్లెమ్మల సామ్రాజ్యంలో మకుటం లేని మహారాజు జగనన్న అని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని చెప్పారు. గతంలో న్యాయమూర్తులుగా నియామకానికి బీసీలు వద్దు అని చంద్రబాబు అడ్డుపడిన సందర్భాలున్నాయని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప పదవులు, టికెట్లు అందించలేదని విమర్శించారు. హిందూపురం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక మాట్లాడుతూ జగనన్న వచ్చిన తర్వాతే బడుగు బలహీన వర్గాలకు గౌరవం దక్కిందన్నారు. ఈ నెల 8 నుంచి 13 వరకూ నియోజకవర్గంలో జరగనున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు జె.శాంతను ఎమ్మెల్సీ మంగమ్మతో కలిసి టీఎన్ దీపిక, పార్టీ నాయకులు వేణురెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఘనంగా సన్మానించారు. సమావేశంలో నియోజకవర్గ నాయకులు వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




పూర్వ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న రత్నాకర్‌రాజు, చక్రవర్తి, నృత్య ప్రదర్శన చేస్తున్న దృశ్యం, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ప్రశాంతి నిలయం: ప్రశాంతి నిలయంలో శనివారం సత్యసాయి బాలవికాస్ గ్రూప్–3, పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. విద్యార్థులు, గురువులు వెయ్యి మందికి పైగా పాల్గొన్నారు. సత్యసాయి మహాసమాధి చెంత సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌రాజు, సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ చైర్మన్ చక్రవర్తి, వైస్ చైర్మన్ నిమిష్ పాండ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలవికాస్ గ్రూప్–3 పూర్తి చేసుకున్న విద్యార్థులకు, ప్రతిభ చూపిన గురువులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం బాలవికాస్ విద్యార్థులు నిర్వహించిన సంగీత కచేరీ ఆకట్టుకుంది.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

SOFTWARE : JAVA/PYTHON
■ JAVA, FULLSTOCK PYTHON-3 DAYS FREE DEMO. 14 Years EXP. FACULTY. @ 03-01-2024 AT 6 PM. # SAI INSTITUTE, ATP. 9059723829. [A-2791]

HOME TUITIONS
■ Inter, Diploma, 10th Maths. General & Home Tuitions are Available. Timings are your Choice. Cell : 9505277169, 7989646177. [A-1514]

MATHS TUITIONS
■ ఇంటర్ స్టూడెంట్స్‌కి MATHS ట్యూషన్స్ చెప్పబడును. కె. స్వప్న, విద్యుత్ నగర్ సర్కిల్ దగ్గర, 12-4-153, లక్ష్మయ్య ఫిజియోథెరపీ క్లినిక్ ప్రక్కన, ATP. Cell: 6300522531. [A-784516]

శ్రీ శ్రీనివాస కోచింగ్ సెంటర్
■ Coaching for Junior Lecturers in Chemistry (J.L) Coaching for Ist, IInd year (M.p.c/Bi.p.c) only Physics & Chemistry -30 days. Cont: R.K. Nagar, ATP. Ph: 9618562274,8500140577. [A-7385]

REAL ESTATE

APPROVED PLOTS
■ అనంతపురంలో ఐటీ పార్కుకి అతి సమీపంలో, అహుడ అప్రూవల్ పొందిన వెంచర్ నందు ప్లాట్స్ అమ్మకానికి కలవు, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 8639192349, 9000336265. [A-1485]

PLOT FOR SALE
■ ATP టౌన్, సూర్యనగర్ రోడ్డు, ప్రముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వెనుక, ఈస్ట్ ఫేస్ 2.92 సెంట్స్ (15×85') LP NO : 149/90 ప్లాటు నెం. 10, PART. సంప్ర: సెల్ : 9440285259 [A-1431]

FOR SALE
■ ATP - కక్కలపల్లి, రెసిడెంటియల్ ప్లాట్, సాక్షి ఆఫీస్ టమాటో మండి వెనకాల, 10 సెంట్లు 40 లక్షలకే. సెల్: 9490751009, 9441109053 [HA-8042]

FLAT FOR SALE
■ అనంతపురం టౌన్, బళ్లారి బైపాస్ రోడ్డు, M.G. బ్రదర్స్ TVS షోరూమ్ ప్రక్క సందులో, విరించి ఎలైట్ అపార్ట్‌మెంట్, 2వ ఫ్లోర్, 1184 చ.అ. గల ఫ్లాట్ నెం. 204 అమ్మబడును. సెల్ : 8374049594. [A-2792]

గోడౌన్ బాడుగకు ఇవ్వబడును
■ అనంతపురం, కళ్యాణదుర్గం రోడ్డు, జొన్న బిగ్‌మార్ట్ వెనుక వైపున గోడౌన్ 5000 చ.అడుగులు, ఖాళీ స్థలం 15000 చ.అడుగులు మొత్తం 50 సెంట్లులో వున్న గోడౌన్, బాడుగకు ఇవ్వబడును. సంప్ర : సెల్ : 9440944660, 9803765555. [A-1495]

FLATS FOR SALE
■ అనంతపురము, అలమూరు AHUDA ఆమోదిత లేఅవుట్ మహతి గ్రూప్ GMR కాలనీలో కొత్త విల్లా ఖాళీ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించండి : 9121510333, 9392183377, 9281024684. [A-1505]
■ రాప్తాడు, బెంగుళూరు హైవే AHUDA ఆమోదిత లేఅవుట్ మహతి గ్రూప్ PLEASANT VALLEY లో ఓపెన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర : 9121510333, 9392183377, 9281024684. [A-1506]
■ A.P. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ హంపాపురం ప్రక్కన NH44 వద్ద AHUDA ఆమోదిత లేఅవుట్ మహతిగ్రూప్ హైవే కౌంటీలో కొత్త ఖాళీ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర : 9121510333, 9392183377, 9281024684. [A-1507]

COMMERCIAL SPACE
■ ATP, రామ్‌నగర్, మెయిన్ రోడ్‌కు (HP పెట్రోల్ బంక్ ప్రక్కన) కమర్షియల్ కొరకు 2500+2500 Sft. వైశాల్యం గల హాల్ (G1, G2, G3లు) బాడుగకు కలవు. సెల్ : 9490685786 [A-1523]

TO-LET
■ ధర్మవరం, పార్థసారథినగర్, హోండా షోరూం ఎదురు, RSN ప్లాజా నందు 1st & 2nd ఫ్లోర్ (ప్రతి ఫ్లోర్ 1270Sq.ft) కమర్షియల్ స్పేస్ బాడుగకు ఇవ్వబడును. Ph:9704090292, 9989698499. [NA-11607]

NEW HOUSE FOR SALE
■ ATP, KLD రోడ్ దగ్గరలో, బాలాజీ విల్లాస్ ఎంట్రెన్స్ ఎదురుగా డబుల్ బెడ్ రూమ్ (POP & ఉడ్‌వర్క్) కార్ పార్కింగ్, విత్ బోర్, తూర్పు ఫేస్ కొత్త ఇల్లు అమ్మబడును. 7013588435. [A-2796]

HOUSE FOR RENT
■ WELL FURNISHED 2BHK HOUSE IN RAJAHAMSA RESIDENCY APARTMENT FLAT NO: 102, NEAR RTC BUS STAND, ANANTAPUR. CONT: 91002 77781 OR 92247 70108. [A-7386]

SERVICES

వధువు కావలెను
■ కుల, కట్న ప్రసక్తి లేదు. రెడ్డి / 25 సం / ప్రైవేట్ జాబ్ - జీతం : 3 L.PA / వరునికి, ఏబాదరబందీలేని, నిరుపేద, అనాథ అమ్మాయి అయినా ok. సెల్ : 9010681872. [A-1525]

BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [H-42904]

■ We are Ready to Invest Long Term Projects All over the world: +91 8754809650 [HA-7025]
■ మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంట్లోనే షీరో కిచెన్ ని ప్రారంభించి ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్‌కు మీ సిటీపేరు వాట్సాప్ చేయండి. 6309527444. [H-787708]
■ 18-28 సంIIల యువతి యువకులకుRS 49 K స్వల్ప పెట్టుబడి లోకల్‌ఫ్రాంఛైజీతో పర్మినెంట్‌బిజినెస్ ఆదాయం. మల్టీ సర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్@15 సంIIల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603 [HA-2583]

WANTED

■ ATP నేషనల్ హైవే కేశవరెడ్డి హైస్కూల్ ప్రక్కన క్రొత్తగా ప్రారంభించిన నయారా పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు మేనేజర్, పంపుబాయ్స్ కావలెను. సంప్ర : 9440270324, 7075017423. [A-2793]
■ Wanted sales Executive & PDI # PMKR TVS, Narpala. Contact: 9110544916, 8548929555. [A-1521]
■ ధర్మవరంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ KSR సంస్థలో పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ స్త్రీ/పురుషులు కావలెను. జీతం + ఇన్సెంటివ్స్ కలవు. సెల్ : 6301801386. [A-1520]
■ శ్రీనిధి స్టీల్స్, ATP నందు పనిచేయుటకు Tally + Excel నాలెడ్జ్ గల జూనియర్ అకౌంటెంట్ & మార్కెటింగ్ కొరకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ (జెంట్స్ మాత్రమే) కావలెను. సెల్ : 9440778811. [A-784518]
■ రాయలసీమ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పొలిటికల్ సర్వేలు చేయుటకు అనుభవం ఉన్న అభ్యర్థులు కావలెను. సంప్ర: ఫోన్: 9177555328 [HA-1066]
■ రాయలసీమ జిల్లాలలోని అన్ని నియోజకవర్గాలలో MLA అభ్యర్థుల దగ్గర PRO గా పని చేయుటకు జర్నలిజం బ్యాక్ గ్రౌండ్ ఉన్న అభ్యర్థులు కావలెను. సంప్ర: 9177555328. [HA-1065]
■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్, కాంపౌండర్స్ భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-12597]
■ సూపర్‌వైజర్స్ కావలెను. ధర్మవరం మునిసిపాలిటీ (Clap programme) నందు చెత్త సేకరణ ఆటోలను పర్యవేక్షించేందుకు అనుభవం గలవారు కావలెను ✆ 89779 37517, 89781 11397 [B-190920]
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర।। 9177736926. [M-1167583]
■ మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్-20, టెలీకాలర్స్ -30, ప్రాసెసింగ్ మేనేజర్స్-20, బ్రాంచ్ మేనేజర్స్-5, రిక్రూట్మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years (M/F) కావలెను. జీతం : 20k to 30k. భోజన వసతులు కల్పించబడును. ఫోన్ : 93914 51032 [V-797029]
■ మా హోమ్ కొరకు సెక్యూరిటీ గార్డ్ (జీతం : 8 వేలు + భోజనం, వసతి ఫ్రీ) & వంట చేయుటకు స్త్రీలు (జీతం : 10-20 వేలు + వసతి, భోజనం ఫ్రీ) కావలెను. # గోల్డెన్ ఓల్డేజ్ హోమ్, ATP. 9010387993 [A-784520]
■ గోదావరి బిల్డర్స్ & డెవలపర్స్ అనంతపురము నందు పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (MBA) కావలెను. సంప్ర : 7337371250, 9000677088 [A-2997]
■ S.V చికెన్ సెంటర్ (అనంతపురం) నందు పనిచేయుటకు (10th / Inter చదివిన) వర్కర్ కావలెను. సంప్ర: 8074429294,9542093517. [A-1522]
■ మా కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ కమ్ డేటా ఎంట్రీ పురుషులు కావలెను. Q : ఇంటర్ పాస్, జీతం : 8-9 వేలు. వివరాలకు సంప్ర : 9493181828, కమలానగర్, అనంతపురము. [A-1494]
■ మా ఆఫీసులో వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Q:10th, జీతం: 7000 to 15000 + ఇన్సెంటివ్స్. Cont: Cell: 9133223529. [A-2785]
■ Wanted Pastors / Evangelists to work in a Christian Organisation Salary 25,000. ✆ 8618178750 / 8639212257 [G-664]
■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221898]
■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. ✆ 6301053500, 92814 52828 [B-1255426]
■ ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థ & Govt. చే అప్రూవ్ పొందిన భీమా సంస్థ నందు పనిచేయుటకు టీమ్ లీడర్స్ కావలెను. Exp.ఇన్సూరెన్స్ / మ్యూచువల్ ఫండ్స్ / జనరల్ ఇన్సూరెన్స్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్ వారికి ప్రాధాన్యత. సెల్ : 9346634285. [A-1517]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.